




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 8, సెప్టెంబర్, 2025




# డబ్బుకోసం నైతిక విలువలు వదిలేస్తారా..?

- ఒక ప్రాణానికన్నా డబ్బే ముఖ్యమా..?
- మితిమీరిన వైద్యం ప్రమాదంలో ప్రాణం
- తప్పు చేస్తే శిక్ష తప్పదు
- మెడికల్ ఆఫీసర్ రాందాస్

**అశ్వారావుపేట ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట మండలకేంద్రంలో ఆర్ఎంపి నిర్వాకం ఒకరి ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టింది. కడుపు నొప్పితో బాధపడిన హస్సేన్ అనే యువకుడు స్థానిక ఆర్ఎంపిని ఆశ్రయించగా,అతని తప్పిద వైద్యం కారణంగా ప్రస్తుతం ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. హస్సేన్ పేద కుటుంబానికి చెందినవాడు కావడంతో వైద్యానికి లక్షల్లో ఖర్చవుతుండటంతో, అప్పులు చేసి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి కుటుంబ సభ్యులకు ఎదురైంది.ఈ సంఘటన తెలుసుకున్న ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, ఆ ఆర్ఎంపి ప్రతి పేషెంట్‌కు ఐదు మాత్రలు ఇచ్చి మింగించడం అలవాటు చేసుకున్నాడు. 2లో..

# నేడు స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సమావేశం



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్) :** స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జెడ్పిటిసి వారీగా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల జాబితా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దీనిపై జిల్లా స్థాయిలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సెప్టెంబర్ 8న సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమావేశం ఏర్పాటు చేశామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కరంకోసం కృషి చేయాలి



- నేడు జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నాకు తరలిరావాలి
- ఈనెల 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ జాతీయ నేత సురవరం సంస్మరణ సభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

2లో



# యూరియాపై ఆందోళన చెందక్కర్లేదు

- పామాయిల్ ఫ్యాక్టరీని తరచూ బ్రేక్ డౌన్ కాకుండా చూసుకోండి
- పామాయిల్ ఫ్యాక్టరీ ఆకస్మిక తనిఖీలు మంత్రి తుమ్మల

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పామాయిల్ ఫ్యాక్టరీ పై రైతుల నుండి తరచుగా వస్తున్న ఆరోపణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆయిల్ఫెడ్ సిబ్బందికి సూచించారు. ఫ్యాక్టరీ తరచుగా బ్రేక్ డౌన్ అవ్వటంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. కార్పొరేట్ కంపెనీల కంటే ప్రభుత్వ కంపెనీలు ఒక అడుగు ముందు ఉండాలని అధికారులకు సూచించారు. దేశంలో 13 లక్షల ఎకరాలలో పామాయిల్ సాగు ఉండగా మన తెలుగు రాష్ట్రాలలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు రైతులు చేస్తున్నారని, రైతు శ్రమ వృధా కాకూడదని పామాయిల్‌ను >> 2లో..



- పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు
- తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా



# రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు



**ఖమ్మం సూర్య బ్యూరో :** నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికే జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుకోసం నైతిక విలువలు వదిలేస్తారా..?

మొదటి పేజీ తరువాయి

అదనంగా రెండు వేల రూపాయల పైగా మందులు కొనమని బలవంతపెట్టి, కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి కమిషన్ మింగడం ఇతని పద్ధతిగా మారింది. ఈ ఘటన బహిర్గతం కావడంతో ప్రస్తుతం అతడు అశ్వారావుపేట నుంచి పరారైపోయాడు. తన మెడికల్ షాప్ మూసివేసి, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈ విషయంపై మెడికల్ ఆఫీసర్ రాందాస్ ను సూర్య ప్రతినిధి ఫోన్‌లో సంప్రదించగా .. ఆరోపణలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఆరోపణల్లో ఉన్న ఆర్ఎంపి అందుబాటులో లేడు అని తెలిపారు. ప్రాణాలను డబ్బు కోసం పణంగా పెట్టే ఇలాంటి నీచులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో మిగిలిన ఆర్ఎంపీలు కూడా ఇలాంటి నిర్వాహకాలకు పాల్పడతారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# యూరియాపై ఆందోళన చెందక్కర్లేదు



మొదటి పేజీ తరువాయి

ప్రవేట్ పరం కానివ్వలేదని ఆయన తెలియజేశారు. రాష్ట్రం మొత్తంలో నష్టం లేనిది ఆయిల్ ఫెడ్ కార్పొరేషనేనని, రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పామాయిల్ పంట మొదలైందని, తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పంట సాగు లక్ష్యంగా పనిచేస్తున్నామని, పామాయిల్ గెలలు నన్ను పాతికవేలయ్యేలా కేంద్ర వ్యవసాయ మంత్రికి వివరించామని తెలిపారు.

## యూరియా దిగుమతికై ప్రయత్నిస్తున్నాం

యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిందేనని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని, రష్యా యుద్ధంతో ఎర్ర సముద్రం మూసివేయడం కారణంగా యూరియా కొరత ఏర్పడిందని, మన దేశానికి యూరియా సరఫరా నిలిచిపోయిందని, గుజరాత్ మధ్యప్రదేశ్ నుంచి యూరియా తెప్పిస్తున్నామని తెలియజేశారు. ఈ నెలలోనే రెండు లక్షల టన్నుల యూరియా దిగుమతి అవుతుందని, గంగవరం, కృష్ణపట్నం, చెన్నై పోర్టుల ద్వారా యూరియా దిగుమతి చేస్తున్నామని, ఆ తర్వాత అన్ని జిల్లాలు కూడా యూరియా సరఫరా క్రమం తప్పకుండా అవుతుందని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు.

# ఆరోగ్య మాత చర్చి 50 వసంతాల జూబ్లీ వేడుకలు : పాల్గొన్న సాబీర్ పాషా



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణ ప్రాంతంలో గల ఆరోగ్యామాత చర్చ్ 50 వసంతాల జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి యస్ కె సాబీర్ పాషా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ మండల కార్యదర్శి విసంశెట్టి పూర్ణ చంద్రరావు,సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి జమలయ్య , ఎఐటియుసి నాయకులు ఇట్టి వెంకటరావు, సిపిఐ నాయకులు వై.ఎస్ గిరి, కొత్త సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కరంకోసం కృషి చేయాలి



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఆదివారం జరిగిన సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల సమితి సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిస్కారంకోసం స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పోడు భూముల సమస్య, ఫారెస్టు అధికారుల దాడులు తదితర డిమాండ్ల పరిస్కారంకోసం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పార్టీలకతీతంగా జిల్లా నలుమూలల నుంచి వ్యవసాయ కార్మికులు, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. అదేవిధంగా ఈనెల 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నూనావత్ గోవిందు, కంటెం శ్రీనివాసరావు, శాపావత్ రవి, కల్లెం పూర్ణచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గొప్ప మేధావిని కోల్పోయింది

## ఏచూరి సీతారాం వర్ధంతి సభలో సిపిఎం పార్టీ నాయకులు



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** దేశం గొప్ప రాజకీయ మేధావుని కోల్పోయిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం రాత్రి పాల్వంచ పట్టణంలోని మంచి కంటి నగరలో సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఎస్కె నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ ఏచూరి మరణం ఒక్క సీపీఎంకే నష్టం కాదని, దేశం ఒక గొప్ప రాజకీయ మేధావి నీ కోల్పోయిందన్నారు. లౌకిక శక్తులను ఏకం చేసి ఇండియా కూటమి ఏర్పాటు చేయటంలో ఏచూరి పాత్ర మరువలేనిదన్నారు. గత ఎలక్షన్స్‌లో బిజెపి పార్టీ చావు తప్పి కన్ను లొట్ట పోయిన చందంగా 2 ఊతకర్రల సహాయంతో చంద్రబాబు, నితీష్ కుమార్ సహకారాలతో ప్రభుత్వం ఏర్పాటు చేశారని, రాబోయే ఎన్నికల్లో బిజెపిని అధికారానికి దూరం పెట్టాల్సిన అవసరం ఉందని అప్పుడే ఈ దేశంలో రాజ్యాంగం రక్షించబడుతుందని, ఏచూరి ఆశయం కూడా అదేనని అన్నారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి ఏ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి, పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసి రామ్, కార్యదర్శివర్గ సభ్యులు కె సత్య, కే సత్యవాణి, ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్ లక్ష్మి, మచ్చా రమా, అన్నవరపు ఇందిరా, స్థానిక నాయకులు బి నరసింహా, బి కుమారి, గుర్రం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి మహారాజ్ సేవా సంఘం ఔదర్యం







## శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెగా క్యాంప్ ఏర్పాటు

## ప్రారంభించిన డీఎస్‌పి అబ్దుల్ రెహమాన్, సీఐ శివ ప్రసాద్

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)** నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కూలీ లైన్ పోషమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కొత్తగూడెం డీ ఎస్ పీ అబ్దుల్ రెహమాన్, త్రి టౌన్ సీఐ శివ ప్రసాద్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యి కంటి లోపాలను పరీక్షించుకున్నారు. దాదాపు 300 మంది ప్రజలు ఓపీ చూపించుకోగా అందులో 80 మంది ప్రజలు కంటి ఆపరేషన్‌కు ఎంపిక అయ్యారు. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ కు రేపు ఉదయం పంపడం జరుగుతుంది. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘ నిర్వాహకులను కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు నిరుపేదలకు ఇలాంటి క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించడం తమ బాధ్యత అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవ సంఘం రేఖ రాజశేఖర్, గునిగంటి చందర్, నమ్మి జగదీష్,పెద్దిరెడ్డి గోపి,సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్ , దామర్ల కరుణాకర్, ఈర్ల శ్యామ్, కుసుమ నవీన్, అడపా నవీన్, కన్నా , తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన నీటిపారుదల శాఖ అధికారులు..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఇటీవల అశ్వారావుపేట నీటిపారుదల ఈఈగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ ఆదివారం మంత్రిని గండుగులపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెరువులపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే వర్షాకాలం తరువాత వర్షాలకు దెబ్బతిన్న చెరువులను మరమ్మతుల చేపట్టాలని ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పెదబాబు ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రానున్న ఖరీఫ్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని పాల్వంచకు చెందిన పలువురు రాజకీయ నాయకులు మంత్రి తుమ్మలను కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ఇరిగేషన్ డిఈ కృష్ణ, ఏఈలు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 8, సెప్టెంబర్, 2025

# మర్కోడు శ్రీ రామాలయం గణేష్ ఉత్సవాలు మరువలేనివి



**యూత్ అధ్యక్ష, కార్యదర్శులు కోతి చంద్రశేఖర్, చామకూరి అన్వేష్**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ శ్రీరామాలయంలో వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని శ్రీ రామాలయం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు కోతి చంద్రశేఖర్,చామకూరి అన్వేష్ అన్నారు.నిమజ్జన కార్యక్రమంలో విద్యుత్ కాంతులతో డీజే చప్పులతో గ్రామస్తులు, యువత, ఆడపడుచులు,చిన్నారుల కేరింతలతో గ్రామంలో ఓపండగ వాతావరణంతో గణపయ్య పాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆ ఊరేగింపు జరిగిన తీరును ప్రజలు భక్తి భావంతో మైమరిచిపోయారని స్వామివారి శోభాయాత్ర మరువలేనిదని గ్రామంలో భక్తి భావం పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశాసన్నారు.విగ్రహ దాత గుండు నరేందర్ ఉపేంద్ర –దంపతులు,లడ్డు దాత ముప్పారపు నర్సింహులు – సత్యమ్మ నిమజ్జనం రోజు అన్నదానం నిర్వహించడం జరిగిందనిఈ అన్నదానానికి సహకరించిన దాతలు పొదిల రాము రూ 10వేలు, వగలబోయిన సతీష్ రూ 2వేలు, ఎస్కే వై ఇల్లందు వారు కూరగాయలు అందించారు. కమిటీ సభ్యులకు వెన్నంటే ఉండి సలహాలు సూచనలు చేస్తూ ఇలాంటి దైవ కార్యాలకు ఎప్పుడూ తోడు ఉంటానని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ యూత్ కి డ్రెస్ కోడ్ ఏర్పాటు చేసి ధైర్యం చెప్పిన రణం మల్లికార్జున్ కు ధన్యవాదాలు తెలిపారు. కొంపెల్లి సాంబయ్య టెంట్ హౌస్ అందించారు. కొలగాని శ్రీకాంత్ స్వామివారికి మండపం వద్ద సెంట్రింగ్అందించారు. వగలబోయిన అశోక్ వాటర్ అందించారు. అలాగే 25 కేజీ ల బియ్యం టిక్కులు అందించిన దాతలు కొలగాని శ్రీకాంత్ బింగి,రవి, ఉపాధ్యాయులు నాగు, పాయం కృష్ణమూర్తి కిచ్చనపల్లి టీచర్,రణం నారాయణ, రామడుగు నరసింహచారి, జిలకర శ్రావణ్ మేస్త్రి ,వెలిశాల రామ్మూర్తి,అనుమల వెంకటేశ్వరరావు, బూర్న రాంబాబు, సుతారి కాంతారావు,తాళ్లపల్లి వెంకన్,తాళ్లపల్లి రవి,సిరివేరి సతీష్, ముప్పిడి వెంకటేశ్వర్లు,మన్యం సుబ్బారావు,కోరుకొప్పుల యాకయ్య, జోగ రాంబాబు,రామ నరసయ్య( కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), కీసరి రమేష్ అక్షర కాలేజ్ ,కొమరం శంకర్ బాబు( మాజీ సర్పంచ్ మర్కోడు), జాల్లరపు సత్యం కొమరం నరసింహారావు (లొద్దిగూడెం )మాజీ సర్పంచ్, సుతారి కృష్ణ, స్వామివారి శోభాయాత్రకు లైటింగ్ ఏర్పాటుచేసిన పొదిల రాము. కాసబోయిన వెంకటేశ్వర్లు,వగలబోయిన సతీష్ తాళ్లపల్లి రవి కుమార్, కమిటీ సభ్యులు, అలాగే యూత్ సహాయ సహకారాలు అందించిన తాటికొండ వెంకటాచారి, శ్రీనివాస చారి,ఈశ్వరోజు అంజయ్య, సద్గుణాచారి, కార్తీక్, చామకురి నరేష్ వినాయక విగ్రహానికి సహకరించిన అందరికీ శ్రీరాములయ గణేష్ ఉత్సవ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, హరీష్, వేణు, సంజయ్, అజిత్, చరణ్, కళ్యాణ్, వెంకటేష్,వెంకటేష్, యాకన్న, సాయి, సాగర్ సాయి, వినయ్,నితీష్, సాగర్ సతీష్, వినయ్ కుమార్, పవన్, రాకేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో వైభవంగా చండీ హోమం....

**చంద్రగ్రహణం పురస్కరించుకొని ఆలయం మూసివేత...**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం పౌర్ణమి ని పురస్కరించుకొని చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ, సాయి శర్మలు శ్రీ మహాలక్ష్మి, శ్రీ దుర్గ, మహా సరస్వతి వంశాలవంరంత్రాలం పారాయణం చేస్తూ వివిధ రకాల హోమ ద్రవ్యాలు, ఆవు నెయ్యి, సమిధనను హోమ గుండంలో సమర్పించారు.చండీ హోమం ప్రాముఖ్యత వివరించారు. హోమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జూబ్బురు రమేష్ దంపతులు, పలు గ్రామాల భక్తులు పాల్గొని సమిధలు సమర్పించారు. అనంతరం చంద్రగ్రహణం పురస్కరించుకొని ఆలయ పాలకమండలి చైర్మన్ సమక్షంలో ఆలయాన్ని ఆలయ సిబ్బంది, అర్చకులు మూసివేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఆదివారం రాత్రి 9 గంటల 30 నుండి చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేసామని, సోమవారం ఉదయం 8 గంటలకు సంపోక్షణం అనంతరం భక్తులకు దర్శనం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# పీటర్, ప్రమీల దంపతులు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**ప్రమీల అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించిన సాబీర్**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు , ప్రజల మధ్య సోదరభావాన్ని నింపేందుకు యేసుక్రీస్తు బోధనలను ప్రచారం చేస్తూ తమవంతు కృషిని కొనసాగించిన దివంగతులు కోరి జాన్ ఫీటర్, జయ ప్రమీలాలు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శమని, నేటితరం వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం ఏరియా వన్నందాస్ గడ్డకు చెందిన చర్చి కమిటీ మాజీ నాయకుడు, జాన్ పీటర్ సతీమణి, చర్చి స్త్రీలమైత్రం సంఘం నాయకురాలు జయ ప్రమీల (60) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. మృతదేహాన్ని సందర్శించిన అయన పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన అంతమయాత్రలో 'కాఫిన్'ను మోసి వారి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని చాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమ్యూనిస్టుని ఫీటర్ కుటుంబం ఆదరించేవారని, ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించేవారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, ఎస్ వి రామారావు, తొగరు నరేంద్ర కుమార్, ఆది మల్లయ్య, కడారి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు – తహసిల్దార్ మణిధర్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ మణిదర్ తెలియజేశారు. ప్రతి సోమవారం ఉదయం గం. 10:30 ని. ల నుండి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు నిర్వహించబడుతుందని ఆయన అన్నారు.సోమవారం ఏదైనా సెలవు దినం ఉన్న యడల తదుపరి పని దినము మండల ప్రజావాణి నిర్వహించబడుతుందని తహసిల్దార్ తెలియజేశారు.ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలాధికారులు హాజరు అవుతారని దరఖాస్తుదారుల సమస్యలకు సంబంధిత శాఖ అధికారులచే దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన అన్నారు. మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

# బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాత సిపిఐ ఆఫీస్ కార్యాలయం దగ్గర చింత (చెట్టు గణేష్) 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ సంవత్సరంతో 21 సంవత్సరం వినాయక ఉత్సవాలను బిల్డింగు కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు వారు చేసే పని పట్ల అంతే భావంతో పనిచేస్తూ కులాల కతీతంగా ఈ నవరాత్రులను ఘనంగా నిర్వహించి మూడు వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ అన్ని దానం కంటే అన్నదానం చాలా గొప్పది అని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఇంత పెద్ద కార్యక్రమాలను 21 సంవత్సరాలుగా విఘ్నేశ్వరుడి ఉత్సవాలను నిర్వహించడం పట్ల పట్ల కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. మన చేసే వృత్తి తో పాటు సమాజానికి మీ వంతుగా ఈ కార్యక్రమాలు చేయటం ఎంతో గొప్ప పనిచేశారని ఆయన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా ప్రజల పట్ల భక్తి శ్రద్ధలతో ఒక అంకితభవంతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడ్డుసుమల్లి సాయిబాబు, సిపిఐ మండల కార్యదర్శి విశంశెట్టి పూర్ణచంద్రరావు, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున, సీపీఐ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు, ఏఐటియుసి నాయకులు ఇట్టి వెంకట్రావు , వైయస్ గిరి, కొమ్మవరపు ఆదాము , బిల్డింగు కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ధారావత్ గోపి, కోరే కృష్ణ, పెనుమూడి పున్నయ్య, నంది కోటయ్య, నల్లి సురేష్, ఆర్కే రామకృష్ణ, కాసర్ల రామారావు, గురుజోజు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రజాపితా బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, పాల్వంచ శాఖ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శ్రీలత మాట్లాడుతూ బాల్యం నుండి ప్రతి ఒక్కరూ గురువునుండే అన్ని విద్యలను నేర్చుకుంటారు. ఒక గురువు మాత్రమే ఇంజనీర్ ని, డాక్టర్ ని,లాయర్ ని, సైంటిస్ట్ ని ఇలా అన్ని వృత్తుల వారిని తయారు చేయగలుగుతారు. కావున గురువు విశిష్టత చాలా ఉన్నతమైనటువంటిదని, గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు వారు మనకి జీవన మార్గాన్ని చూపించే దీప స్తంభాలని, గురువు విద్యార్థులకి ప్రేమతో పాఠాలు నేర్పిస్తూ సత్రువర్తనను కూడా బోధించాలని తెలియజేశారు. బ్రహ్మకుమారీలు స్థానిక పాల్వంచ శాఖలో ఉపాధ్యాయ దినోత్స వానికి ప్రైవేట్ పాఠశాలలలోనీ ప్రిన్సిపల్స్ ని ,కరెస్పాండెంట్స్ ని, టీచర్స్ అందరిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 18 పాఠశాలల నుండి ప్రిన్సిపల్స్, అనేకమంది టీచర్స్ విచ్చేశారు. బ్రహ్మకుమారి శ్రీలత సుమారుగా 70 మందిని శాలువాతో సత్కరించి ఈశ్వరియ కానుకను కూడా అందించి,ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## జీఎం కార్యాలయంలో కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు ఆదివారం జియం కార్యాలయంలో ముఖాముఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, జేకెఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జేకే5 ఉపరితల గని నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబసభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివిరాలు నమోదు చేయడమైనదని ఇంటర్వ్యూలు పూర్తయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ అజయ్, సుమలత, జీఎం కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## చీఫ్ బిజినెస్ లీడర్ గా తానికొండ నాగేంద్ర రెడ్డి



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేవలందిస్తున్న తానికొండ నాగేంద్ర రెడ్డి తక్కువ కాలంలోనే అసాధారణ ప్రతిభ కనబరిచి చీఫ్ బిజినెస్ లీడర్ (సిబిఎల్) స్థాయికి ఎదగడంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మొదటి చీఫ్ బిజినెస్ మేనేజర్ గా (సిబిఎం) నిలిచిన ఆయన, ఇంతకుముందు వేలాది నిరుద్యోగులకు శిక్షణ,ఉపాధి అవకాశాలు కల్పించి, తరువాత టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌లో కెరీర్ ప్రారంభించి ఇన్సూరెన్స్ రంగం లో కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఇన్సూరెన్స్ ద్వారా వేల కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నారు. కష్టపడి పనిచేసి, నాయకత్వ నైపుణ్యాలను నిరూపించి, కస్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకుని, ఈ ప్రతిష్ఠాత్మక ప్రమోషన్ సాధించారు. ఆయన విజయంపై కంపెనీ ఎంప్లాయిస్, తోటి లీడర్స్, అడ్వైజర్స్ త్వరలోనే పార్టనర్ కావాలి అని హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## నిమజ్జనానికి కదిలిన తాటిపల్లి ఎక్లేవ్‌లో ఏర్పాటు చేసిన గణనాధుడు

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- తాటిపల్లి ఎక్లేవ్ లో ఏర్పాటు చేసిన గణనాధుడు నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడు మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజనలు, నృత్యాల మధ్య శోభాయాత్రగా తరలి వెళ్తున్న దృశ్యం చూస్తుంటే కన్నుల పండుగలా ఉందన్నారు. గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసుకుని ఉత్సవాలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాటిపల్లి శంకర్ బాబు, కభంపాటి రమేష్, అత్తులూరి ఉమా మహేశ్వరరావు, పల్లపోతు శ్రీనివాస్, గునిపాటి ఆనంద్, చారుగుండ్ల నాగేశ్వరరావు, భోగా నారాయణ, బొడ్ల మహేష్, అయిత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

### వేడుకలకు తోటి వారికి సాయం చేద్దాం..

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్‌న్యూస్) - కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి దేనిలో దొరకదని జర్నలిస్ట్, కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్ అన్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా సూరమ్మ, నకిరికంటి కుమారి, అడపా మల్లిక నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం బస్తా చొప్పున ముగ్గురికి అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేసే సాయం ఎంత అనేది ముఖ్యం కాదు, ఉన్నదంట్లో చేయడం ముఖ్యం అని, మనం చేసే సాయం చిన్నది ఆయన - ఆపదలో ఉన్నవారికి పెద్ద సాయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ టైలర్స్, రవి కుమార్, పాంచజన్య శ్రీను, ఎంఎం దినేష్, కొప్పుల రాజా, గోపి గ్రాఫిక్స్ గోపి, చారి స్టిక్కరింగ్ రవి, వినయ్ కుమార్, సాయి, జీవన్, పవన్, శశి, ప్రకాష్, గగన్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. కావున జిల్లా ప్రజలందరూ తమ డివిజన్ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.




## తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకురాలికి చేయూత అందించిన రేగా కాంతారావు

### రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా సాయం

### నెల వారి మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ ) - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గత నెలలో తెలంగాణ విద్యార్థి, ఉద్యమ నాయకురాలు జాడి మంజుల అనారోగ్య పరిస్థితి తెలుసుకొని ఇంటికి వచ్చి పరామర్శించిన విషయం అందరికి తెలిసిందే...అయితే అనారోగ్య పరిస్థితికి మాట ఇచ్చిన ప్రకారం మంజులకు నెలకు మందులు రూ 10 వేలు ఖర్చు అవుతున్నాయని తెలుసుకొని పార్టీ కార్యాలయంలో మంజుల భర్త జంపన్న( జర్నలిస్ట్)కు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా చెక్ అందజేశారు. పినపాక నియోజకవర్గం ఆడబిడ్డ కాబట్టి తప్పకుండా మా తరపున, పార్టీ తరపున సహకారం ఉంటుందని గుర్తు చేశారు. ఉద్యమ నాయకురాలు మంజులకి పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు మానవతా దృక్పథంతో అండగా ఉండాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యాలయం, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ను ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పౌర్ణమి సందర్భగా చండీ హోమం జరపబడినది. చంద్ర గ్రహణం సంద్భంగా దేవాలయం ఉదయం 12.00 గం.ల నుండి మహానివేదన అనంతరం దేవాలయం ముసివేయడం జరిగినది. పునర్దర్శనం సోమవారం ఉదయం 9 గం?లకు భక్తులకు ధర్శనములు జరుగును. దసరా ఉత్సవముల సందర్భంగా ధర్మకర్తల సమావేశం నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తలమండలి సభ్యులు బాలినేని నాగేశ్వరరావు, ఛైర్మన్, సందుపట్ల రమ్య, చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, అడుసుమిల్లి సాయిబాబు, చెరుకూరి శేఖర్ బాబు, భక్తులకు అవసర ఏర్పాట్లు అనగా క్యూలైన్స్, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగిస్తే సహించం

### నేడు లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టు లో కేసు వేసిన, ఆదివాసుల తీరును ఖండిస్తూ, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగిస్తే సహించమని పలువురు నాయకులు ఆదివారము తెలిపారు. మండల కేంద్రమైన టేకులపల్లి సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరంలో లంబాడీల ఆత్మగౌరవ సభ నిర్వహించి, పలువురు మాట్లాడారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచితీసివేయాలని, సుప్రీంకోర్టులో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదును తీవ్రంగా ఖండిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో, సేవాలాల్ మహారాజ్ మందిరము నుండి, తాసిల్దార్ కార్యాలయం వరకు లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు సోదరీ, సోదరీమణులు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి సంఘ నాయకులు, ప్రేమ చంద్ నాయక్, భూక్య లాలు నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, గుగులోత్ కిష్ట, భూక్య లక్ష్మణ్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, భూక్య దళ్ సింగ్ నాయక్, బాణోత్ రామ నాయక్,భూక్య పాపా నాయక్, భూక్య సైదులు నాయక్, బోడ పుణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యాయునికి సన్మానం

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో రోటరీ క్లబ్ అఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తూ, ఎల్లప్పుడూ విద్యార్థుల ప్రగతి కోసం పాటు పడుతూ, అంకితభావంతో పని చేయుచున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులను గుర్తించి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లిలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, ప్రస్తుత ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం .మోహన్ రావు ను ఆదివారం సన్మానించారు. ప్రతిభని ,వారు విద్యార్థులను వివిధ రంగాల పోటీ పరీక్షలలో పాల్గొనేటట్లు ప్రోత్సహిస్తూ, వారిని జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా చేస్తున్నందుకు గాను, రోటరీ క్లబ్ అఫ్ కొత్తగూడెం వారు నేషన్ బిల్డర్ అవార్డు ,ఇస్తూ ఘనంగా సన్మానించారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ కొత్తగూడెం ప్రెసిడెంట్ జె .రవికుమార్ .సెక్రెటరీ ఎస్.చలపతి రావు , ఎస్ .వి .రామ్ ప్రసాద్. అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ .నాగరాజశేఖర్ అభినందించారు.



# మహిళా కాంగ్రెస్‌ను విస్తరించాలి



సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బ ల సౌజన్య ఆధ్వర్య ంలో జరిగిన జనరల్ బాడీ మీటి ంగ్లో, రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు జి. శైలజా రెడ్డి, జనరల్ సెక్రటరీ రమదేవి, సెక్రటరీ పావని పాల్గొ న్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థాన అనుబంధ మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొని, పార్టీ అభివృద్ధి, మహిళా కాంగ్రెస్ బలోపేతం, కార్యకర్తల చైతన్యం పెంపుదల వంటి అంశాలపై విలువైన సలహాలు, సూచనలు చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి. శైలజా రెడ్డి మాట్లాడుతూ, మహిళా కాంగ్రెస్ ప్రతి గ్రామంలో బలంగా విస్తరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. మహిళల హక్కులు, సమాజంలో వారి పాత్ర, మరియు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేర్చడానికి అందరూ చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# జాస్తిపల్లి బీసీ కాలనీలో హ్యాండ్ బోరు

– ప్రారంభించిన కొత్తగట్టు ఎలీషా శ్రీనివాస్



కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలోని బి సి కాలనీ లో యునైట్ వన్ సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి హ్యాండ్ బోరును ఆదివారం ప్రారంభించారు.కాలనీవాసు లకు తాగునీటి సౌకర్యార్థం హ్యాండ్ బోర్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.ఎలీషా శ్రీనివాస్,రూతు,యునైట్ వన్ సేవ సొసైటీ ప్రెసిడెంట్ కె.నీల్ కుమార్,సెక్రటరీ కె.నిరంజన్, గ్రామ పెద్ద లు దేవండ్ల రామకృష్ణ,ఆనందరావు, నాగయ్య,గుండ్ల రమేష్,రాంబాబు, ఖమ్మం కు చెందిన సందీప్,రఘు,కాలనీ వాసులు పాల్గొన్నారు.కాగా హ్యాండ్ బోరు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయం మెరుగు పరిచి నందుకు యునైట్ వన్ సేవ సొసైటీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 7)ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి సోమ వారం రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులతో సమా వేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి మండలంలోని (16) ఎంపీటీసీ స్థానాల కు సంబంధించి అన్ని గ్రామపంచాయతీలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులపై డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించటం జరిగిందని తెలిపారు. దీనిపై రాజయకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల సమావేశంలో చర్చించటం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలు స్వీకరించటం జరుగుందన్నారు. తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా 10వ తేదిన ప్రకటించుట జరుగుతుందని తెలిపారు.

# నేల రాలిన చైతన్య తార నర్రా రమేష్ సంతాప సభలో వక్తలు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



స్ఫూర్తి షటిల్ అండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో నర్రా కు నివాళాలు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వై. శ్రీనివాసరావు, గుడిపూడి శ్రీనివాసరావు, కార్యదర్శులు జి. చలపతిరావు, బోడపట్ల రాజేందర్ లు మాట్లాడుతూ.. నర్రా రమేష్ చిన్న వయసులోనే అనారోగ్యంతో మరణించడం అత్యంత బాధాకరం అని అన్నారు. అతని శక్తి సామర్థ్యాలు ప్రత్యేకమైనవని, నిత్యం ప్రజల్లోకి వెళ్లడం, సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం, ప్రజల పట్ల క్రీడాకారుల పట్ల అంకిత భావంతో పని చేయడం, స్నేహ బంధాలు ఏర్పరచుకోవడం రమేష్ అన్న గొప్ప లక్షణాలు అన్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే సైద్యాంతిక స్పష్టత ఉన్న కామ్రేడు అన్నారు. ఆటల్లో, పాటల్లో ముందుండి ప్రజలను చైతన్య పరచడం లో ముందుంటూరు. క్రీడాకారులతో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా క్రీడాకారులను ప్రోత్సహించడం అతని కృషికి నిదర్శనం. స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ క్రీడాకారులు అతన్ని కోల్పోవడం బాధా కారణమని విచారణ వ్యక్తం చేశారు.డి.వి ఎఫ్.ఐ, ఎస్ ఎఫ్. ఐ ,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శిగా, కౌన్సిలర్ గా,సి.పి.ఎం.జిల్లా కమిటీ సభ్యులుగా, రాష్ట్ర నాయకునిగా ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ సంతాప సభలో 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, ముత్తయ్య, ఏకాంబరం, వీరయ్య, వహీద్, కిషోర్, మ్యాన్సింగ్, కిన్నెర లక్ష్మణ్, చిన్న లక్ష్మణ్, ఉప్పల రమేష్, హరీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తాం

–విజయవంతంగా బత్తినేని వైద్యక్యాంపులు

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):





ఈ ప్రాంత పేదల అభ్యున్నతి కోసం పాటుపడి త్యాగాలు చేసిన చరిత్ర తూము ప్రకాశరావుదని బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, ప్రముఖ ఎన్ఆర్ఐ బత్తినేని రాకేష్ లు కొనియాడారు. స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో వైద్యులు టి పవన్ కుమార్ వంద మందికి వైద్య సేవలందించారు. తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ఐదు సంవత్సరాల కాలంలో 60 వైద్య శిబిరాలను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు బత్తినేని నాగప్రసాదరావు, రాకేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగ ప్రసాద్ రావు మాట్లాడుతూ రాయన్న పేట, కలకోట గ్రామాలలో భూమి, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టుగా ప్రకాష్ రావుకే దక్కిందన్నారు. ఆయన జీవితం ఆదర్శప్రాయమన్నారు. ఆయన సేవా భావానికి గుర్తుగా వైద్య క్యాంపులు నిర్వహిస్తున్నా మన్నారు. అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ బత్తినేని ట్రస్ట్ సేవలను అభినందించారు. అనంతరం బీపీ షుగర్ వ్యాధులతో బాధపడు తున్న వారికి బత్తినేని ట్రస్ట్ వ్యవస్థాపకుల చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. క్యాంపు నిర్వహణకు సహకరిస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మధిర ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు బి.ఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లి కార్జునరావు, కాంగ్రెస్ మండల నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరావు, టీడీపి మండల నాయకులు నందమూరి సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నేత, సీపీఎం రాష్ట్ర నాయకులు జియావుద్దీన్ మృతి పట్ల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర సంతాపం

ఖమ్మం (సూర్య బ్యూరో):



తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్ డీ.జియావుద్దీన్ హఠాన్మరణం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదివాసీ పిల్లలకు మంచి విద్యాబోధనకు కృషి చేసిన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్ డీ.జావీద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ..భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో మరింత ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# త్రివేణి లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్



త్రివేణి ప్రైమరీ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను స్కూల్ కి పిలిపించి వారి విశిష్టతను మరియు ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ పిల్లల ముందు వారి గ్రాండ్ పేరెంట్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ తాతలు, అమ్మమ్మలు, నానమ్మలకు.. పిల్లలకు ఉండే బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి మధ్య ఉండే అనుబంధం ముచ్చట గొలుపుతుంది. మనవళ్లు, మనవరాళ్లను వారు చూసుకునే విధానం ముచ్చటేస్తుంది.వారు అల్లరి చేస్తే చాలా ఆనందప దతారు. వారితో కబుర్లు చెబుతారు. వారు చెప్పేది మొత్తం వింటారు. వారికి చిన్న గాయమైనా వారికే తగిలినంత బాధ పడిపోతుంటారు. పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో గ్రాండ్ పేరెంట్స్ తప్పక ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్ర సాద్ గారు మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ అలాగే పిల్లల మధ్య ఎమోషనల్ బంధం ఉంటుందని చాలా అధ్యయ నాలు వెల్లడించాయిని చెప్పారు. ఇది పిల్లలు అన్ని రకాలుగా ఎదగడానికి ఉపకరిస్తుందని తేల్చాయని వారి మధ్య ఉండే బాండింగ్ వల్ల ఇద్దరికీ ఎంతో ప్రయోజనం ఉంటుందని, చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ, ఆడుకునే వృద్ధుల్లో వృద్ధాప్యం వల్ల వచ్చే కొన్ని సమస్యలు ఆలస్యంగా కనిపిస్తాయని పిల్లలు కొత్త విషయాలను నేర్చుకునేందుకు వృద్ధులు ఎంతో సాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోలాహలంగా గణేష్ నిమజ్జనాలు

**-ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర**
**-నృత్యాలతో ఆనందోత్సవాలతో నిమజ్జన**

**వైరా సూర్య ఆర్సి:౹**

నవరాత్రులు ముగిశాయి ఘనంగా పూజలందుకున్న బొజ్జ గణపయ్య గంగమ్మ గుడికి చేరాడు శనివారం ఆదివారం వైరా మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన వేడుకలు కన్నులు పండుగ జరిగాయి శోభాయాత్ర అట్టహాసంగా సాగగా భాజా భజంత్రీలు డప్పు చప్పుడు భజనలతో వీధులు మారుమోగాయి భక్తులు బాణాసంచా కాలుస్తూ రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనంద ఉత్సవాలతో గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు భక్తులు తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న గణపయ్య గంగమ్మ గుడి లోకి చేరాడు వైరా మండలంలో గ్రామాల్లో వైరా మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నిమజ్జనం శోభాయాత్ర అత్యంత ఘనంగా కోలాహలంగా జరిగింది వైరా గాంధీ చౌక్ శ్రీ వరసద్ధి వినాయక మందిరం గాంధీ నగర్ బ్రాహ్మణపల్లి శాంతినగర్ లీలా సుందరయ్య నగర్ షిరిడి సాయిబాబా మందిరం రేచర్ల బజార్ హనుమాన్ బజార్ బీసీ కాలనీ మండల ప్రజా పరిషత్ ఫిషెస్ కాలనీ ప్రాంతంలోని ప్రతి వార్డులో దాదాపు 47 విగ్రహాలను శోభాయాత్రతో నిమజ్జనం చేశారు వైరా పట్టణంలో శనివారం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువత నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు అనంతరం వినాయక విగ్రహాలను ఆయా గ్రామాల్లో చెరువుల్లో నిమజ్జనం చేశారు లడ్డు పాటలు నిర్వహించారు వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ఆధ్వ ర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారువినాయక సమితి పర్వదినం సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగానిర్వహించారు ఈసందర్భంగా పర్యావ రణాన్నిపరిరక్షించాలని8అడుగులఎత్తైనమట్టిబాలగణపతికి 11 రోజులపాటు ప్రత్యేక పూజలునిర్వహించిని మజ్జనకార్యక్రమా న్నిఆకర్షణీ యంగాపూణేవాయిద్యాలతోకోలాటంనృత్యాలతోశోభాయాత్రచేపట్టారశో భాయాత్రలోముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆర్యవైశ్యసం ఘంవనమా విశ్వేశ్వరరావుప్రముఖులు పాల్గొన్నారు ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలోఏర్పాటుచేసినలడ్డుపాటనుఒకలక్ష5వేలరూపాయలకుప్రము ఖవ్యాపారులుకొల్లారాంబాబుదక్కించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాసవియూత్ఆధ్వర్యంలో పర్యావర ణాన్ని పరిరక్షిస్తూ 8 అడుగులఎత్తైనమట్టి బాలగణపతివిగ్రహాన్ని ఏర్పా టు చేయడం అభినందనీయమని అన్నారు ప్రతి ఒక్కరూ పర్యావర ణాన్నిపరిరక్షించేందుకుమట్టిగణపతులనుపూజించాలనికోరారు11రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలసందర్భంగా పూజలు నిర్వహించి శోభాయ ాత్ర ద్వారా నిమజ్జనం చేయటం మంచి శుభ పరిణామాన్ని అన్నారు ప్రజలు సిరిసంపదలతో పాడిపంటలతో సిరిసంపదలతో సుభిక్షంగాఉండాలని ఆ గణపయ్య దీవెనలతో రాష్ట్రం సర్వోత్త ముఖాభి వృద్ధితో నిలవాలని రాందాస్ నాయక్ అన్నారు గణపతి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు కమిటీ నిర్వాహకులకు అందాలని కోరారు వైరా సోమవారం నల్లచెరువు ప్రాంతంలో ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాటును వైరా ఎస్సై సీఐ మున్సిపల్ కమిషనర్ అధికారులు నిమజ్జనం కోసం తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు సూచనలతో శోభాయాత్ర నిర్వహించారు వైరాలో నిమజ్జన కార్యక్రమం మతసామరస్యంతో శాంతియుత వాతావరణంలో పరిపూర్ణంగా జరిగిందిఈకార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ఆర్యవైశ్య రాష్ట్రనాయకులువనమావిశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు ఆర్యవైశ్య సంఘంమం డలఅధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఎండ్రపూడి శంకర్ కొణతాలపల్లి సుజిత్ నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి





మిట్టపల్లి అనురాధ మిట్టపల్లి సత్యంబాబు నూకల ప్రసాదరావు కొప్పు రావూరి ఝాన్సీ రాయపూడి రజిని రాయల రోజా రంగ సింహాద్రి రంగా ఝాన్సీ దొడ్డ సుధాకర్ మిట్టపల్లి నాగి మిట్టపల్లి వెంకటరమణ కొనతాలపల్లి సుబ్బారావు సుజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగారావు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రెటరీ రంగా సత్యనారాయణ రంగా వాసవి గజ్జల కృష్ణమూర్తి గజ్జల మణి నాళ్ళ నాగమల్లేశ్వరి నాగేశ్వరరావు కోశాధికారి మాదినేని లక్ష్మణరావు విగ్రహ దాతలు వనమా శేఖర్ సునీత దంపతులు వై బుచ్చి రామారావు వై శ్రీదేవి షేక్ పాషా మోదుగు లక్ష్మయ్య షిరిడి సాయిబాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు సెక్రటరీ లగడపాటి బోస్ కోశాధికారి తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ మిద్దే సుబా బ్రరావు నల్లమోతు వెంకటేశ్వరరావు మరియు ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత నిమజ్జనం చివరి రోజు అన్ని మండ పాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఆర్యవైశ్య మహాసభ ఆర్యవైశ్య మండల సంఘం ఆర్యవైశ్య యూత్ ప్రముఖులు పాల్గొన్నారు

## సోమవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం'

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలయా పాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు ఉదయం 11 గంటలకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో షేక్. షీలర్ షాహెబ్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనాలని కోరారు.

## పరకాకు శాలువాలతో ఘన సన్మానం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 7 :**




స్తానిక మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న పేద విద్యార్థుల కొరకు నోటుబుక్స్ వితరణ, ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించటం, స్థానిక యం సీ పి ఎస్ పాఠశాలలో విద్యార్థులకు షూస్, టై, బెల్ట్, ఆర్ ఓ వాటర్ ప్లాంట్, వంటి కార్యక్రమాలు చూసి, విద్యార్థుల పట్ల ఒక ఉపాధ్యాయుడుకి ఉన్న ఆప్యాయతను చూసి టీచర్స్ డే సందర్భంగా నాగేశ్వరావు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు ని ఫౌండేషన్ కార్యాలయము నందు ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం మాట్లాడుతూ మీ సేవలు ఈ కల్లూరు ప్రాంతం ప్రజలకు ఇంకా అందించాలని కోరుకుంటున్నాను అని అభినందించారు.

## ప్రైవేట్ ఎలక్ట్రీషన్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎంకు పాలాభిషేకం

**కల్లూరు సెప్టెంబర్07(సూర్య న్యూస్)**



భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమా 10 లక్షల కు పెంచినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్యకు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు ఆధ్వర్యంలో కల్లూరు అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం, పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల ఆధ్వర్యంలో చేసిన పోరాటాఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ప్రమాద బీమాను 6 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచుతూ జీవో జారీ చేశారని, అందుకు కృతజ్ఞతగా ముఖ్య మంత్రి, కార్మిక శాఖ మంత్రి, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్యకు పాలాభిషేకం పులాభి షేకం చేయడం జరిగిందని అన్నారు.కార్మికులు అందరం తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని అన్నారు. కార్మికుల సుదీర్ఘ పోరాట ఫలితంగా ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు సాధించామని ప్రమాద బీమా పెంచినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి ,ప్రైవేట్ యూనియన్ ఎలక్ట్రిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పతకముడి నరసింహ చారి, వలసాల సురేష్, ధర్నాసి కరుణాకర్ రావు, ఎస్కె మోసిన్ పాషా, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసచారి, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.కె మహబూబ్, ఎస్ కే జానిమియా, వజీర్మియా, నయీమ్ పాషా, చార్లెస్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం బాల్ బ్యాడ్మింటన్ జూని యర్, సబ్ జూనియర్ జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపికలు జరిగాయి. ఈ క్రీడలో అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచిన బాల, బాలికల జట్ల ఎంపికలు అబ్జర్వర్లు బి గోపి బి ఉపేందర్, కోచ్ అమరేసి. లింగయ్య ల పర్యవేక్షణలో జరిగాయి. ఎంపికైన జట్ల క్రీడాకారులు ఈనెల 14, 15 తేదీలలో జనగామ జిల్లా కునూరు లో జరిగే 44వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనున్నట్లు కోచ్ అమరేసి లింగయ్య తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాస్, అధ్యక్షులు సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేసి లింగయ్య లు సంయుక్తంగా జూనియర్, సబ్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికలను సంయుక్తంగా ప్రకటించారు.

## సింగరేణి(కారేపల్లి)సంత చైర్మన్ ప్రారంభించిన,వారాంతపు సంత.. ఐలయ్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి సెప్టెం బర్ 7)సింగరేణి మండల కేంద్రంలోని (కారేపల్లి) ఆది వారం కారేపల్లి శ్రీ వెంకటే శ్వర దేవస్థానం వారాంతపు సంతను ప్రారంభించిన మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య ఈ కార్యక్రమంలో పాటాదారుడు మేకల మహేష్ బాబు సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్ బట్టు రాము జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ దేవాలయ సిబ్బంది జవాజి రంగయ్య కొనుగోలుదారులు అమ్మకుందారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేశుని నిమజ్జనం

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్ :-**

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారు వినాయక సమితి పర్వదినం సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పర్యావర ణాన్ని పరిరక్షించాలని 8 అడుగుల ఎత్తైన మట్టి బాలగణపతికి 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రత్యేక ఆకర్షణీయంగా పూణే వాయిద్యాలతో కోలాటం నృత్యాలతో శోభాయాత్ర చేపట్టారు శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు ప్రముఖులు పాల్గొన్నారు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డు పాటను 1 లక్ష 5 వేల రూపాయలకు ప్రముఖ వ్యాపారులు కొల్లా రాంబాబు దక్కించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆర్యవైశ్య





సంఘం వాసవి యూత్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ 8 అడుగుల ఎత్తైన మట్టి బాల గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులను పూజించాలని కోరారు 11 రోజులపాటు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలు నిర్వహించి శోభాయాత్ర ద్వారా నిమజ్జనం చేయటం మంచి శుభ పరిణామాన్ని అన్నారు గణపతి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు కమిటీ నిర్వాహకులకు అందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి కిరణ్ కుమార్ కొప్పురావురి శబరినాథ్ ఎంద్రపూడి శంకర్ కొణతాలపల్లి సుజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగారావు సేలం వెంకట నర్సిరెడ్డి కొత్త సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి విగ్రహా ఏర్పాటుకు సన్నాహక సమావేశం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి కేంద్రంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహ ఏర్పాటుకు ఆదివారం నాడు ఆ సంఘ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు వారి అభిప్రాయాలను తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ఏర్పాట్లుకు అన్ని విధాలుగా సహకరిస్తున్న శాసనసభ్యులు డా మట్టా రాగమయి దయానంద్ కి ధన్యవాదలు తెలిపారు. ఈ సమావేశంలో విగ్రహ నిర్మాణ ఏర్పాట్లు, జన సమీకరణ, అతిధులుగా ఎవరెవరిని పిలవాలి అనే అనేకమైన అంశాల మీద చర్చ జరిగిందని సెప్టెంబర్ నెల చివరి కల్లా విగ్రహా నిర్మాణం పనులను పూర్తిచేసుకుని, అక్టోబర్ మొదటి వారంలో మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసి, విగ్రహా ఆవిష్కరణ తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ సంఘం నుంచి డి. ఎన్ చారి, తూముల నాగాచారి,బీసీ సంఘం నుంచి దుస్సా వెంకటేశ్వర్లు, తేళ్ళ రమేష్,మల్లెలి శ్రీనివాస్, ప్రసాద్,సృజన సాహితీ సమైక్య బాధ్యులు రామకృష్ణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు,జాగృతి సాగర్ ,సిపిఐ శరత్,రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం,పద్మశాలి సంఘం జిల్లా నాయకులు గద్దె వెంకటరామయ్య సింగరేణి ఏఐటీయూసీ నాయకులు ఉపేంద్ర చారి,కాగితపు వెంకటేశ్వరరావుతో ,లక్ష్మ చారి, మోహన చారి ,అనొతోజు కోటేశ్వరరావు తో పాట్టుగా వివిధ సంఘులా నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత, సీపీఎం రాష్ట్ర నాయకులు జియావుద్దీన్ మృతి పట్ల.

## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్

## తిరుమలాయపాలెం తీవ్ర సంతాపం

**తిరుమలాయపాలెం,**
**సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూట ఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధి కారి, సీపీఎం రాష్ట్ర నాయ కులు ఎస్ డీ.జియావుద్దీన్ హఠా న్మరణం పట్ల తిరుమలాయపాలెం ప్రింట్ %ఱ% ఎలక్ట్రానిక్, ప్రెస్ క్లబ్ ద్వారా ఆదివారం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదివాసీ పిల్లలకు మంచి విద్యాబోధనకు కృషి చేసిన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, ఓ ప్రముఖ పత్రిక లో బ్రాంచ్ మేనేజర్ ఎస్ డీ.జావీద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ..భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో మరింత ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# సెప్టెంబర్ 9న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్**

**-ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 25 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈనెల 10న ఖమ్మంలో జరిగే రైతు సదస్సు ను జయప్రదం చేయండి

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**

**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
**సెప్టెంబర్ 07**





బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలు ప్రతిఘటించేందుకు ఈనెల 10 న ఖమ్మంలో ఎస్కేయం ఆధ్వర్యంలో జరిగే జిల్లా రైతులు సదస్సును పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు దొబ్బల కృష్ణ,వైరా మండల రైతు సంఘం అధ్యక్షులు కొండా రామకృష్ణలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని రెబ్బవరం గ్రామంలో బండారుపల్లి ముత్తయ్య అధ్యక్షుడు జరిగిన రైతు సంఘ సమావేశంలో వారుపాల్గొని ప్రసంగించారు. యూరియా కొరతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే రైతుల పంటలకు సరిపడా సంపూర్ణంగా యూరియా ఎరువు ను కేంద్ర ప్రభుత్వం అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో వలంకొండ శ్రీనివాసరావు తాటికొండల సూర్యం మేడేపల్లి వెంకటేశ్వర్లు ఎస్కే ఇమాంబి ఎస్.కె కాసిం పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నేత

**జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు జియాఉద్దీన్ కి నివాళి**

**వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత**

**సూర్య మేజర్ (న్యూస్ వైరా టౌన్):-**



ఉపాద్యాయ ఉద్యమ నేత, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు జియాఉద్దీన్ మృతి కి మహిళ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత సంతాపం తెలిపారు, 2014 నుంచి 19 ఐదు సంవత్సరాలు ఖమ్మం జిల్లా పరిషత్తు సమావేశాల్లో సిపిఎం నుంచి ఎన్నికైన జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు బొనకల్, దుమ్ముగూడెం, , కో ఆప్షన్ సభ్యులు జియాఉద్దీన్ వైరా, కొణిజర్ల, దుమ్ముగూడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అందరం కలిసి ఒక బృందం గా జిల్లా లో ఉన్న సమస్యలు సభ లో ప్రస్తావనకు తీసుకుని వచ్చి పరిష్కారం కోసం కృషి చేశామని అందులో జియా ఉద్దీన్ ముఖ్య పాత్ర పోషించారు అని సమత గుర్తు చేశారు.

# మానవత్వం చాటుకున్న నందిశెట్టి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 7 :**




స్థానిక మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు కూతురు చిరంజీవి నందిశెట్టి గీతిక జన్మదిన సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం లో బాగంగా మన లక్ష్యం ఒక లక్ష పుస్తకాలు కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించమని ఆదివారం 100 నోటుబుక్స్, 100 పెన్నులు, 100 పెన్సిల్స్ లు, స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ నందు ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు కి అందించారు. వీరి దాతృత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వుయ్యూరి శ్రీవ్యాల్ వాలంటీర్లు, చింతలపూడి కృష్ణ (ఆర్డబ్ల్యూఎస్)కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 08 సెప్టెంబర్ 2025

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు...

**-రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్**






**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజం సరియైన దారిలో ఉండాలంటే ఉపాధ్యాయులే బాధ్యత తీసుకోవాలని రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో పట్టణపరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో జరిగిన నేషన్ బిల్డర్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. రోటరీ ముఖ్యంగా శాంతి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడమే కాక, ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకి కృషి చేస్తుందన్నారు. రోటరీ కార్యక్రమాల్లో భాగంగా విద్య, పర్యావరణ పరిరక్షణ, మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి వంటి రంగాలలో పనిచేస్తూ దాదాపు 220 దేశాలలో విస్తరించి ఉన్న అతిపెద్ద సేవా సంస్థ అని, ఇటువంటి సంస్థ నుండి నేషన్ బిల్డర్ అవార్డు పొందటం ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అని సూచించారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజరైన మరో అతిథి పూర్వ జిల్లా గవర్నర్ జె. అబ్రహం మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం 36 సంవత్సరాల చరిత్ర కలిగిన క్లబ్ అని రాష్ట్రంలోనే మొట్టమొదటి లింబ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన క్లబ్ అని ఈ క్లబ్ ద్వారా ఎన్నో వేల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుండి అత్యుత్తమ సేవలందించిన 15 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించారు. ఇదే కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన నలుగురు వ్యక్తులకు కూడా ఒకేషనల్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు జక్కుల రవికుమార్ , ప్రధాన కార్యదర్శి ఎస్. చలపతిరావు, రోటరీ వొకేషనల్ డైరెక్టర్ పి. సుజాత, క్లబ్ ట్రైనర్ ఉండేటి ఆనందకుమార్, సీనియర్ రోటరీ సభ్యులు అంకం పాపయ్య, రోటరీ సభ్యులు నాగరాజశేఖర్, ప్రసన్నకుమార్, పి. వెంకట్రామయ్య, పాతూరి. దుర్గారాణి, పోసాని. అరుణ, సిరిమళ్ళ. సత్యనారాయణ, పగడాల. సుధారాణి, అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

**-పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య మరింత ప్రజాసేవ చేసేందుకు ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న ఎమ్మెల్యేకు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప ఒక ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న నిత్యకృషీవలుడు ఎమ్మెల్యే కనకన్న అని కొనియాడారు. నిరంతరం ప్రజాశేయస్సే ధ్యేయంగా పనిచేసే జననేత కనకన్నకు భగవంతుడు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఇన్చార్జి డివిజనల్ మేనేజర్ రాధాకృష్ణ మాతృమూర్తి రాములమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా రావులమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల అచ్యుతరావు, యువ నాయకుడు బొల్లికొండ ప్రభాకర్,తదితరులు ఉన్నారు.

## ఎస్పీడీఏ డబల్యు అసోసియేషన్ సెక్రటరీ కిషన్ కు ఆర్థిక సహాయం



**ఖమ్మం టౌన్ న్యూస్**

SPDA(W) అసోసియేషన్ సెక్రటరీ అయినా పాయల కిషన్ రావు వృత్తి:కార్ డ్రైవర్ గత కొన్ని నెలలుగా నోటి మరియు గొంతు క్యాన్సర్ సమస్య తో బసవ తారకం హాస్పిటల్ నందు చికిత్సపొందినాడు.అతడిని పరామర్శించటం కొరకు తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి అయినా శ్రీ తంభురి దయాకర్ రెడ్డి గారు మరియు గ్రూపు సభ్యులు , ప్రెసిడెంట్ కే బాబు, కోశాధికారి జి శరత్, అశోక్, నాగరాజు, మధుకర్, చందు, చిరం జీవి, విజయ్, భువనేశ్వర్, మరియు సభ్యులు, కిషన్ గారికి ఆర్థిక సాయం 11, వేలు నగదు, 75బియ్యం రూపంలో సహాయాన్ని, అందించడం జరిగింది

## వాసవి క్లబ్ వికలాంగుల సేవ.





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

వాసవి వారోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం మానసిక వికలాంగుల కు సేవ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బల్లేపల్లి దగ్గరలో గల శాంతినికేతన్ మానసిక వికలాంగుల కేంద్రంలో 60 మంది వికలాంగులకు అన్నదానం నిత్యవసర సరుకుల వితరణ పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఉమ్మడి జిల్లా వాసవి క్లబ్స్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు క్యాబినెట్ కోశాధికారి గుంటుపల్లి దివాకర్ గుప్తా రీజన్ చైర్ పర్సన్ కొత్తూరి రమేష్ ఖమ్మం వాసవి క్లబ్ సెక్రటరీ వేచ్చా కృష్ణమోహన్ కోశాధికారి పసుమర్తి శ్రీనివాసరావు . వికలాంగుల కేంద్రం టీచర్ పిల్లుట్ల మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మంత్రి తుమ్మలకు వినతి పత్రాన్ని అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, టెక్స్ టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ గండుగులపల్లి లోని తుమ్మల నివాసంలో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా దమ్మపేట ములకలపల్లి మండలాలలోని మార్కెట్ కమిటీలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.
స్పందించిన మంత్రి తుమ్మల త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జియావుద్దీన్ ఆకస్మిక మృతి పట్ల మంత్రి పొంగులేటి సంతాపం



**ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్:** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్.డీ. జియావుద్దీన్ ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతాపం తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన స్పందిస్తూ ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్గా, వార్డెన్గా పనిచేసి అనేక మంది ఆదివాసీ విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా తనదైన ముద్ర వేశారని మంత్రి పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్.డీ. జావీద్ సహా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ%ౌ% భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# ఎస్ కే యం సదస్సును జయప్రదం చేయండి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మం నగరంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 31 వ డివిజన్లో (ఏఐకేఎస్) రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని అమలు చేయాలన్నారు . అలాగే క్వింటాకు రూ. 10075 మద్దతు ధర చెల్లించాలన్నారు . అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పెసర, పత్తి పంటకి తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు . అనంతరం సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా నాయకులు మామిడి శంకర్ రెడ్డి, మామిడి శ్రీనాథ్ రెడ్డి, మండల నాయకులు మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, దొంతగాని వెంకన్న, ఘనపరపు నాగయ్య, పొన్నెకంటి రామకృష్ణ , ఏర్పుల లింగయ్య ,బొడ్డు ఉపేందర్ ,ఘనపరపు వీరన్న ,మామిడాల కిరణ్ ,మేళ్లచెరువు రవి ,మేళ్లచెరువు గురవయ్య, బుద్ధి వెంకన్న ,చల్లారాములు ,ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదు

-రైతుల ఇబ్బందులను గమనించి ప్రత్యేకంగా 34 కేంద్రాలు ఏర్పాటు
-నేడు పాలేరు డివిజన్ కు 240 మెట్రిక్ టన్నుల యూరియా రాక
-37 కేంద్రాల ద్వారా రైతుల కు అందించేందుకు చర్యలు
-కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు.యం.సతీష్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రైతులు యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు.యం.సతీష్ అన్నారు.మండలం లోని నాచేపల్లి,నేలకొండపల్లి, రాజేశ్వరపురం, రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా ను ఆదివారం పరిశీలించారు.పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...పాలేరు డివిజన్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రత్యేక కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆలేరు డివిజన్ 17 సొసైటీలు ఉండగా... రైతులకు యూరియాను సకాలంలో అందించాలని ఉద్దేశంతో కొత్తగా 34 ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వం అనుమతితో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు కేంద్రాలకు కేటాయించిన గ్రామపంచాయతీల రైతులు ఆ కేంద్రంకు వెళ్లి యూరియాను తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆదివారం వంద టన్నుల యూరియాను 19 కేంద్రాల ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. సోమవారం మరో రెండు వందలపై మెట్రిక్ టన్నుల యూరియాను 37 కేంద్రాల్లో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత ఏడాది 25,276 టన్నులు కాగా... ఈ స్టేషన్లో ఇప్పటివరకు 25,261 అందించినట్లు తెలిపారు. గత సీజన్ కంటే ఈ సీజన్ ఇప్పటివరకు దాదాపు 85 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా అందించినట్లు తెలిపారు. రైతులు నానో యూరియా దాదాపు 80% వినియోగి ఉంటుందని యూరియా మాత్రమే కేవలం 30% మాత్రమే వినియోగం ఉంటుందని పేర్కొన్నారు. కావున రైతులు నానో యూరియాను పిచికారి చేసే విధానంను అలవర్చుకోవాలని సూచించారు. యూరియా పంపిణీకి సహకరిస్తున్న అధికారులు రైతులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు మండల వ్యవసాయ అధికారి ఎం రాధా,ఏఈవోలు అవినాష్ సొసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు,కనపర్తి నాగేందర్ పాల్గొన్నారు.

## ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గా చలమయ్య ఎన్నిక



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గా పసుపులేటి వెంకట చలమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల ఆటో ట్రాలీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గా వెన్నపూసల సీతారాములు,అధ్యక్షుడు గా పీ.వీ.చలమయ్య, ఉపాధ్యాక్షుడు గా సీహెచ్.గోపి,ప్రధాన కార్యదర్శి గా జాలా సాయి, కార్యదర్శిగా మాలోత్ శివ, కోశాధికారి గా మామిడి ఉపేందర్,ప్రచార కార్యదర్శి గా జాలారి,కార్యవర్గ సభ్యులు గా వెంకన్న. మామిడి లవన్ సైదులు, నాగరాజు,రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం పలు తీర్మానాలను అమోదించింది.ఈ సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## యూరియా పంపిణిని తనిఖీ చేసిన తహసీల్ధార్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 7)కారేపల్లి కేంద్రంలోని రైతు సొసైటీలో రైతులకు కూపన్లపై యూరియా పంపిణిని ఆదివారం సింగరేణి తహసీల్ధార్ అనంతుల రమేష్, ఎస్సై బ్కెరు గోపీ లు తనిఖీ చేశారు. సోసైటీ గోడౌన్లో ఎరువులను, స్టాక్ రికార్డులను వారు పరిశీలించారు. కూపన్ల వారిగా రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను పంపిణి చేయాలని సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావుకు సూచించారు. యూరియా కొరత ఉందని రైతులు అపోహ పడవద్దన్నారు. ప్రతి రోజు సోసైటీ ద్వారా యూరియా పంపిణి జరుగుతుందని వారు తెలిపారు. యూరియా పంపిణిలో రైతులు సోసైటీ సిబ్బందికి, వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. వీరి వెంట సోసైటీ డ్కెరక్టర్ దేగల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

### – పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు
### – తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు.అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికె జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెం పాఠశాలకు అవార్డుల పంట...!

### -వివిధ విభాగాలలో ఆరు అవార్డులు పొందిన టీచర్లు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అవార్డుల పంట పండింది.ఒకటి.. కాదు రెండు కాదు ఏకంగా ఆరు అవార్డులను అందుకున్నారు.నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుంది.ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో వివిధ కేటగిరిలో అవార్డులను సొంతం చేసుకున్నారు. పాఠశాలలో 32 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 66 మంది ని చేర్పించి..నమోదు లో అత్యధిక మార్కులతో అవార్డు ను సొంతం చేసుకున్నారు.అదే విధంగా పదో తరగతి ఫలితాలలో నూరు శాతం సాధించిన విభాగం మరియు తెలుగు లో 80 శాతం అత్యధికంగా మార్కులు సాధించిన విభాగంలో ఇంగ్లీషు లో 75 శాతం మార్కులు సాధించిన విభాగంలో అదే విధంగా బడి బాగు కోసం విద్యార్థుల కు ప్రత్యేక ఆటో సౌకర్యం, మరియు షూటర్ ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర మరియు జిల్లాస్థాయి అవార్డులను సొంతం చేసుకున్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.ఒకే పాఠశాలకు ఆరు అవార్డులను సొంతం చేసుకోవటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# చంద్రగ్రహణంపై అపోహలు, వాస్తవాలు, శాస్త్రీయ అవగాహనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు

**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** చంద్ర గ్రహణం ఏర్పాటుతున్న నేపథ్యంలో అపోహాలు వాస్తవాలు శాస్త్రీయ అవగాహనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల ఆశ్రమ పాఠశాలలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ డాక్టర్ లింగంపల్లి దయానంద్ ప్రసంగించారు. ఖగోళంలో జరిగే విషయాలు ఎప్పటికీ తెలుసుకోవాలని ఉత్సుకత తో మనిషిని ఎప్పుడూ కలవర పెడుతూనే ఉంటుందని అందులో భాగంగానే సంపూర్ణ చంద్ర సూర్యగ్రహణాలు ఏర్పడతాయనే సందర్భంలో అనేక ప్రాంతాలలో వివిధ రూపాలలో మూఢనమ్మకాలు ప్రజలలో విస్తృతంగా ఏర్పడుతున్నాయన్నారు. ఆ క్రమంలోని కీడు, శకునం అనే పేరుతో ప్రజలు తమ ఆదాయాలని ఈ వదంతులకు ఖర్చు పెడుతూ నిజానిజాలు తెలుసుకోకుండా శాస్త్రీయ అవగాహన లేకుండా, మరీ మారుమూల ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు



జరుగుతున్నాయన్నారు. సంపూర్ణ చంద్రగ్రహాన్ని ప్రజలందరూ ఖగోళ అద్భుతాలను వీక్షించవచ్చని ఏ రకమైన ప్రమాదాలు లేవని తగిన శాస్త్రీయ అంశాలను జోడిస్తూ విద్యార్థులని చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి రామ్ చందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాదాసు అఖిల్, సిఐటియు నాయకులు కొమరం కాంతారావు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు చర్ప సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వినోబానగర్ ఎస్సి కాలనిలో తాగునీటి బోర్

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** –మండలంలోని వినోభనగర్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో ప్రజల తాగునీటి సమస్యను తీర్చేందుకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ చూపారు. రూ 5 లక్షల ప్రత్యేక నిధులను మంజూరు చేసారు. ఆదివారం గ్రామస్తుల సమక్షంలో బోరుబావిని తవ్వారు. ఈ నిధులతో పైప్ లైను నిర్మాణం కూడా చేపట్టాల్సిఉందని గ్రామస్తులు తెలిపారు. బోరు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడం నరసింహారావు, బోడా నాగరాజు, సిరికొండ



నరసింహారావు, గంగావత్ లక్ష్మణ్, గుగులోతు నర్సింహారావు, పంచాయతీ గుమస్తా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ను ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పౌర్ణమి సందర్భగా చండీ హెరీమం జరపబడినది. చంద్ర గ్రహణం సంద్భంగా దేవాలయం ఉదయం 12.00 గం.ల నుండి మహానివేదన అనంతరం దేవాలయం ముసివేయడం జరిగినది. పునర్దర్శనం సోమవారం ఉదయం 9 గం?లకు భక్తులకు ధర్శనములు జరుగును. దసరా ఉత్సవముల సందర్భంగా ధర్మకర్తల సమావేశం నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తలమండలి సభ్యులు బాలినేని నాగేశ్వర రావు, చైర్మన్, సందుపట్ల రమ్య, చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరి ప్రసాద్, అడ్డంనం విల్లి సాంం బాబం, చెరుకూరి శేఖర్ బాబు, భక్తులకు అవసర ఏర్పాట్లు అనగా క్యూలైన్స్, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగిస్తే సహించం



నేడు లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టు లో కేసు వేసిన, ఆదివాసుల తీరును ఖండిస్తూ, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగిస్తే సహించమని పలువురు నాయకులు ఆదివారము తెలిపారు. మండల కేంద్రమైన టేకులపల్లి సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరంలో లంబాడీల ఆత్మగౌర సభ నిర్వహించి, పలువురు మాట్లాడారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచితీసివేయాలని, సుప్రీంకోర్టులో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదును తీవ్రంగా ఖండిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో, సేవాలాల్ మహారాజ్ మందిరము నుండి, తాసిల్దార్ కార్యాలయం వరకు లంబాడీల ఆత్మగౌర ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు సోదరీ, సోదరీమణులు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి సంఘ నాయకులు, ప్రేమ చంద్ నాయక్, భూక్య లాలు నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, గుగులోత్ కిష్ణ, భూక్య లక్ష్మణ్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, భూక్య దళ్ సింగ్ నాయక్, బాణోత్ రామ నాయక్, భూక్య పాపా నాయక్, భూక్య సైదులు నాయక్, బోడ పుణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్ట్ చక్రధర్ మృతి చెందడం బాధాకరం

### చేయూతనిచ్చిన ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్ట్ సోదరులు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 8 ఖమ్మం నగరం ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్టుల యూనియన్ సభ్యులు ప్రముఖ చిత్రకారులు చక్రధర్ ఆర్ట్స్ చక్రధర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 27 తారీఖున తుది శ్వాస విడిచారు ఆర్టిస్ట్ సోదరుడు చక్రధర్ కు ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్టుల యూనియన్ తరపున ప్రగాఢ సంతాపం శ్రద్ధాంజలి ప్రకటించారు అనంతరం వారి దశ దిశ కర్మకు వారి తండ్రికి నగదు రూపంలో 25,800 రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ చక్రధర్ ఆర్టిస్టు మరణించడం బాధాకరమని వారి తండ్రి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్టుల యూనియన్ సభ్యులు కొండల్ ఆర్ట్స్, మోహన్ ఆర్ట్స్, సూర్య ఆర్ట్స్ రవి, వెంకన్న ఆధ్వర్యంలో నగదు అందజేయడం జరిగింది.

# లంబాడీలు ఎస్టీలు కారు అని చెప్పడం సరైనది కాదు

### లంబాడీ JAC ఖమ్మం.

### చేయూతనిచ్చిన ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్ట్ సోదరులు




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం జడ్పీ సెంటర్ నందు TSTTF రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల మీద జరుగుతున్న అసత్య ప్రచారాలు అదేవిధంగా ప్రజా ప్రతినిధులే స్వయంగా సుప్రీంకోర్టులో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసేయాలని నోటీసులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించినందున దీనికి నిరసనగా జడ్పీ కార్యాలయం నుండి అంబేద్కర్ స్టాచ్యు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు వర్గాల మధ్య జరుగుతున్నటువంటి విభేదాన్ని చొరవ చూపి వెంటనే సమస్యను పరిష్కరించాలని రెండు వర్గాల మధ్య సమన్వయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము. లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే %ూ% లుగా చలామణి అవుతున్నారు. మీరు ఎస్టీలు కాదని కించపరచడం సరైనది కాదని దీన్ని లంబాడీ %జీూజ% ముక్తా కంఠంతో ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్ నాయక్ సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్యా బిక్షపతి రాతోడ్ %హూూ% జాతీయ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ %ూ×ఎజు% రాష్ట్ర అధ్యక్షులు, రవి రాథోడ్ గిరిజన మోర్చా, మంగ్య నాయక్ %యుఖీ% ఖమ్మం జిల్లా అధ్యక్షులు,రామ్మూర్తి నాయక్ %ూ×దీూ% ఖమ్మం జిల్లా అధ్యక్షులు, తారా దేవి %ూ×దీూ%,సోమ్లా నాయక్ %ఉజుూ% రాష్ట్ర కార్యదర్శి, వెంకట్రావు %ఉజుూ% జిల్లా అధ్యక్షులు, హరి అడ్వకేట్, హీరాలాల్ గిరిజన మోర్చా, శోభన్ నాయక్ గిరిజన ఉపాధ్యాయ సంఘం, లక్ష్మణ్ నాయక్, భాస్కయ్య నాయక్,భీముడు నాయక్ సీనియర్ గిరిజన సంఘ నాయకుడు, బద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు .




# జియా సర్‌కు జోహార్లు

- యూటీఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కోశాధికారి జియావుద్దీన్ ఆకస్మిక మృతి,
- ఉపాధ్యాయుడు మొదలు సంఘం నేత, ప్రజాప్రతినిధిగా ప్రస్థానం,
- టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ,
- కుటుంబ సభ్యులు, కుమారుడు 'నవతెలంగాణ' ఖమ్మం ఆర్ఎం జావీద్‌కు సానుభూతి,
- నివాళ్లు అర్పించిన ఎస్టీఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి చావా రవి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, 'నవతెలంగాణ' సీజీఎం ప్రభాకర్, సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, నున్నా
- మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని, ఏఐఏడబ్ల్యూఏ జనరల్ సెక్రటరీ బి.వెంకట్ సంతాపం





















**ఖమ్మం (సూర్య బ్యూరో):**
యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోశాధికారి, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్, సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు సయ్యద్ జియావుద్దీన్ (76) గుండెపోటుతో శనివారం అర్ధరాత్రి సమయంలో ఆకస్మికంగా మృతిచెందారు. ఖమ్మం ముస్తఫానగర్‌లోని ఆయన స్వగృహంలో ఉండగా గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా మరణించారు. జూన్ 8, 1950లో జియావుద్దీన్ ఖమ్మం జిల్లా తిరుమలా యపాలెం మండలం సుబ్లేడులో జన్మించారు. ఆయనకు భార్య ముస్తారీ బేగం, కుమారుడు జావీద్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమా రుడు జావీద్ నవతెలంగాణ దినపత్రిక ఖమ్మం రీజినల్ మేనేజర్‌గా పనిచే స్తున్నారు. జియావుద్దీన్ భౌతికకాయాన్ని ఉపాధ్యాయ, వామపక్షాలు, వివిధ పార్టీల నేతలు, జర్నలిస్టులు, అధికార అనధికారులు సందర్శిం చారు. G పలువురి సంతాపం ముస్తఫానగర్‌లోని స్వగృహంలో జియా వుద్దీన్ భౌతికకాయం ఉండగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సందర్శించి నివాళులు అర్పించారు. ఉదయం 10 గంటల సమయంలో సందర్శనార్థం భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యాలయానికి తీసుకుని రాగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి పార్టీ జెండాతో పాటు యూనియన్ జెండాలను కప్పారు. కుమారుడు జావీద్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ బి.వెంకట్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ తదితరులు సంతాప సందేశాలను పంపారు. జడ్పీ కోఆప్షన్‌మెంబర్‌గా, ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయసంఘం నేతగా, సీపీఐ(ఎం) తిరుమలా యపాలెం మండలం మాజీ కార్యదర్శిగా జియావుద్దీన్ సర్ అందించిన సేవలను కొనియాడుతూ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూ టీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రంజాన్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. సమస్యలపై గళమెత్తిన జియావుద్దీన్ ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయసంఘం నేతగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసీ విద్యార్థులకు అందుతున్న మెనూపై జియావుద్దీన్ సర్ ఆందోళనలు చేపట్టారని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ ఆలిండియా కోశాధికారి ఎం. సాయిబాబు, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఖిలభారత కార్యదర్శి చావా రవి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని తదితరులు పేర్కొన్నారు. ఐటీడీఏ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్య అందేలా కృషి చేశారని తెలిపారు. టీచర్‌గా, ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్‌గా, వార్డెన్‌గా చింతూరు మండలం గూడూరు మొదలు వీఆర్‌పురం మండలం సోములగూడెం, భద్రాచలం మండలం కొత్తూరు నారాయణపురం వరకు ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేశారని చెప్పారు. సీపీఐ(ఎం) తిరు మలాయపాలెం మండల కార్యదర్శిగా ఏడు పంచాయతీలు, ఓ ఎంపీ టీసీ ఆ పార్టీకి దక్కేలా కృషి చేశారన్నారు. జడ్పీ కోఆప్షన్ మెంబర్‌గా పని చేసి స ̐మావేశాల్లో ప్రజా సమస్యలపై గళమెత్తారని, అందరి మన్ననలు చూరగొన్నారని తెలిపారు. ఆదర్శ కమ్యూ నిస్టుగా నిబద్ధతతో వ్యవహరించారన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోశాధికారిగా ఆడిట్ రిపోర్టు నిర్వహణలో అద్భుత ప్రతిభ చూపారన్నారు. సంతాప సభలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖరరెడ్డి, మల్లారెడ్డి, శాంతి, జ్ఞానమంజరి, రాజు, కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, వివిధ జిల్లాల బాధ్యులు ఎం.వెంకటేశ్వర్లు, సైదులు, వెంకటేశం, అనీల్, రంజిత్‌కుమార్, యాకూబ్, వెంకటేశం, శ్యాంబాబు, ఖమ్మం జిల్లా ఆఫీస్‌బేరర్లు బుర్రి వెంకన్న, వల్లంకొండ రాంబాబు, బి.రామదాసు, బి. నాగేశ్వరరావు, ఎం. నర్సయ్య, బి.ప్రశాంతి, నాగుల్‌వలీ, రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర నాయకులు మౌలానా, సైబర్ క్రైం ఏసీపీ ఫణీంద్ర, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.సోమయ్య, బత్తుల హైమావతి, ఎం.సుబ్బారావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుగ్గవీటి సరళ, రాజారావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, అన్నవరపు సత్యనారాయణ, బ్రహ్మచారి, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, యర్రా శ్రీనివాస్, మాదినేని రమేశ్, బంతు రాంబాబు పాల్గన్నారు.

**G సీజీఎం సహా 'నవతెలంగాణ' నివాళి**

జియావుద్దీన్ సర్ భౌతికకాయంపై నవతెలంగాణ దిన పత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమా రుడు జావీద్‌ను ఓదార్చారు. ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శిం చారు. జియావుద్దీన్ సర్ ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయ సంఘం నేతగా ఆయన చూపించిన పట్టుదల, కృషిని కొనియాడారు. సర్ ఆశయాలు కొనసాగించటమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సీజీఎం వెంట జీఎంలు వెంకటేశ్, రఘు, మొఫిసిల్ ఇన్‌చార్జి వేణుమాధవ్, పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ కృష్ణారెడ్డి, ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి కె.శ్రీనివాసరెడ్డి, డెస్క్ ఇన్ చార్జి వీరేష్, సమన్వయ కమిటీ సభ్యులు నారాయణ, కృష్ణ, కె.శివారెడ్డి, ఇతర సిబ్బంది, విలేకరులు ఉన్నారు.





